మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :105 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 11-09-2024 పేజీలు :4 వెల : 2రూ

## రీజినల్ రింగు రోడ్డు దక్షిణ భాగం పొడవు పెంపు






**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్ నగరాన్ని మరింత వేగంగా, అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయటానికి రీజినల్ రింగు రోడ్డు (%===%) నిర్మించతల పెట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ నగరం చుట్టూ ఉన్న ఔటర్ రింగు రోడ్డుకు 40. కి.మీ దూరం నుంచి ఈ ప్రతిపాదిత ప్రాజెక్టును నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఇది సూపర్ గేమ్ ఛేంజర్ అని.. ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే సగం తెలంగాణ అభివృద్ధి చెందుతుందని అంటున్నారు. ఉత్తర, దక్షిణ రెండు భాగాలుగా నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టులో ఉత్తర భాగానికి ఇప్పటికే కేంద్రం నుంచి జాతీయ రహదారి హోదా లభించింది. దక్షిణ భాగం అలైన్‌మెంట్ విషయంలో ప్రస్తుతం కసరత్తు జరుగుతోంది. ఉత్తర భాగాన్ని సంగారెడ్డి– నర్సాపూర్– తూప్రాన్– గజ్వేల్– జగ్‌దేవ్‌పూర్– భువనగిరి– చౌటుప్పల్ మీదుగా నిర్మించనున్నారు. అయితే ఉత్తర భాగాన్ని తొలుత 158.64 కి.మీ ఉండగా.. కొన్ని రోజుల క్రితం 2.95 కి.మీ పెంచి 161.59 కి.మీ.కు సవరించారు. ఇక చౌటుప్పల్– ఆమన్‌గల్– షాద్‌నగర్– చేవెళ్ల– సంగారెడ్డి మీదుగా నిర్మించనున్న దక్షిణ భాగాన్ని మొదట 181.87 కి.మీగా నిర్ణయించగా.. ఇటీవల 189.20 కి.మీ.కు పెంచారు. అయితే ఇప్పుడు దక్షిణ భాగం అలైన్‌మెంట్‌లో మార్పులు చోటు చేసుకున్నట్లు తెలిసింది. ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగాన్ని 189.20 నుంచి 194 కిలోమీటర్లకు పెంచినట్లు తెలిసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త అలైన్‌మెంట్ ఖరారు చేసినట్లు సమాచారం. రీజినల్ రింగు రోడ్డు నిర్మాణంపై స్పెషల్ ఫోకస్ పెట్టిన సీఎం రేవంత్.. ఇటీవల వరుసగా సమీక్షలు నిర్వహించారు. అందులో భాగంగా అలైన్‌మెంట్‌లో కీలక మార్పులు చేసినట్లు సమాచారం. సీఎం రేవంత్ ప్రాతినిధ్యం వహిస్తున్న వికారాబాద్ జిల్లాను కలుపుతూ ప్రస్తుత అలైన్‌మెంట్ రూపొందించినట్లు తెలిసింది. వికారాబాద్ జిల్లాలోని కొన్ని గ్రామాలను కొత్తగా కలపడం వల్ల ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగం విస్తీర్ణం 5 కి.మీ పెరిగిందని అధికారవర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఉత్తర భాగం భూ సేకరణ జరగుతుండగా.. రహదారి నిర్మాణానికి త్వరలోనే టెండర్లు పిలిచే అవకాశం ఉంది. దక్షిణ భాగం అలైన్‌మెంట్ అనంతరం ఈ భాగానికి కూడా

2లో

# తెలంగాణ ఆర్థిక అభివృద్ధికి సాయం అందించండి



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి సహాయం అందించాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క 16వ ఆర్థిక సంఘాన్ని కోరారు. నేడు ప్రజా భవన్‌లో నిర్వహిస్తున్న 16వ ఫైనాన్స్ కమిషన్ సమావేశంలో భట్టి మాట్లాడుతూ.. పన్నుల నుంచి తెలంగాణకు వచ్చే ఆదాయం వాటాను 41% నుంచి 50% పెంచాలని కోరారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ రాష్ట్రానికి జీవరేఖ లాంటివని.. ఈ రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భరోసాలు, అధిక భద్రతను కల్పిస్తాయన్నారు. కేంద్ర పథకాలను వినియోగించుకోవాలంటే తరచూ కఠినమైన నిబంధనలు విధిస్తున్నారన్నారు. ఫలితంగా కేంద్ర ప్రాయోజిక పథకాలను పొందడంలో రాష్ట్రాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయన్నారు. రాష్ట్రాలు తమ అవసరాలు కనుగుణంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను రూపొందించడానికి స్వయం ప్రతిపత్తిని అందించాలని భట్టి కోరారు. తెలంగాణ రాష్ట్రం కీలక దశలో ఉన్నదని... వేగంగా అడుగులు వేస్తోందన్నారు. గత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి 6.85 లక్షల కోట్లకు పైగా రుణపారంతో సతమతం అవుతున్నదన్నారు. సెస్‌లు, సర్ చార్జీల్లో రాష్ట్రాలకు వాటా ఇవ్వాలన్నారు. స్థూల పన్ను ఆదాయంలో రాష్ట్రాల వాటా తక్కువగా ఉన్నదని పేర్కొన్నారు. సంక్షేమ కార్యక్రమాలను బలోపేతం చేయడం మౌలిక సదుపాయాల కల్పన ద్వారా అంతరాలను పరిష్కరించడానికి అవకాశం ఉందన్నారు. ఇది తెలంగాణ డిమాండ్ కాదని.. అన్ని రాష్ట్రాలకు సంబంధించినదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమని... చారిత్రిక కారణాల వల్ల అసమాన అభివృద్ధి ఇక్కడ ఉన్నదని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తలసరి ఆదాయం ఎక్కువ ఉన్నప్పటికీ సంపద, ఆదాయం మధ్య పెద్ద అంతరం ఉందని వెల్లడించారు. ఇలాంటి అసమానతల మూలంగానే రాష్ట్ర సాధన ఉద్యమం ప్రారంభమైందన్నారు. సమానతల పరిష్కారానికి మౌలిక సదుపాయాలు, సంక్షేమ రంగంపై గణనీయంగా ఖర్చు చేయాల్సి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

## 9 నెలల్లో 76 వేల కోట్ల అప్పు చేసిన రేవంత్ సర్కార్






**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ ఏర్పడిన పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. రెండు సార్లు బీఆర్ఎస్ పార్టీనే అధికారం చేపట్టగా.. మూడోసారి కాంగ్రెస్ సర్కార్ అధికారం రుచిచూసింది. అయితే.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్.. బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర విమర్శలు, సంచలన ఆరోపణలు చేస్తూనే ఉంది. అందులో ముఖ్యంగా అప్పుల విషయంలో.. నిత్యం విమర్శిస్తూనే ఉంది. మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణను.. అప్పుల కుప్పగా మార్చేశారని దుయ్యబడుతూనే ఉంది. రాష్ట్రంలో చేపట్టిన ప్రతి పనిలో అవినీతి చేసిందని.. లక్షల కోట్లు అప్పు చేసి ప్రజలపై తీవ్ర భారం వేసిందంటూ విమర్శలు చేస్తోంది. కేసీఆర్ సర్కార్ చేసిన అడ్డగోలు అప్పులకు.. రాష్ట్రంలో వచ్చే ఆదాయం వడ్డీ కట్టేందుకే సరిపోతుదంటూ సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు విమర్శలు చేసిన విషయం తెలిసిందే.

2లో

## హుస్సేన్ సాగర్‌లో వినాయక విగ్రహాల నిమజ్జనం హైకోర్టు కీలక ఆదేశాలు..!





**నమస్తే హైదరాబాద్ :** హుస్సేన్ సాగర్‌లో వినాయక విగ్రహాల నిమజ్జనం హైకోర్టు మంగళవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. 2021లో రూపొందించిన మార్గదర్శకాలనే పాటించాలని స్పష్టం చేసింది. మట్టి, ఏకో ఫ్రెండ్లీ విగ్రహాలను మాత్రమే నిమజ్జనం చేయాలని క్లారిటీ ఇచ్చింది. పీవోపీ విగ్రహాలను కృత్రిమ నీటికుంటలోనే నిమజ్జనం చేయాలని చెప్పింది. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కృత్రిమ కొలనుల్లో పీవోపీ విగ్రహాలను నిమజ్జనం చేయాలని ఆదేశించింది. గత రెండేళ్లల్లో హైకోర్టు ఆదేశాలను ధిక్కరించారని పిటిషనర్ వేణుమాధవ్ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నిమజ్జనం ట్యాంక్‌బండ్‌పై భారీ క్రేన్లు నిలుపుతున్నారంటూ పిటిషనర్ అభ్యంతరం తెలిపారు. ఆయా భారీ క్రేన్లతో ట్యాంక్‌బండ్‌కు ముప్పు ఉందని పిటిషనర్ వేణుమాధవ్ పేర్కొన్నారు. అయితే, కోర్టు ధిక్కరణ పిటిషన్ ఇంత ఆలస్యంగా ఎందుకు వేశారని పిటిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. 2021 నాటి మార్గదర్శకాలను పాటించాలని హైకోర్టు మరోసారి ఆదేశాలు జారీ చేసింది. పీవోపీ విగ్రహాలను సహజ జలవనరుల్లో నిమజ్జనం చేయొద్దని హైకోర్టు ఆదేశాలిచ్చింది.

## ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలతో రూ. 730 కోట్ల నష్టం



**నమస్తే హైదరాబాద్ :** ఖమ్మం: మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయ చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేయడంలో అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో పని చేశారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మున్సిపల్

2లో

## తెలంగాణ మెడికల్ విద్యార్థులకు శుభవార్త...



**నమస్తే హైదరాబాద్ :** యాదాద్రి, మెదక్, మహేశ్వరం, కుత్బుల్లాపూర్ మెడికల్ కాలేజీలకు కేంద్ర ఆరోగ్యశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ దరఖాస్తు చేసిన 4 కాలేజీలకు పర్మిషన్ ఇవ్వాలని నేషనల్ మెడికల్ కమిషన్‌ను ఆదేశించింది. ఇదే విషయాన్ని తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ఆరోగ్య శాఖ మంగళవారం లేఖ పంపించింది. ఒక్కో కాలేజీలో 50 ఎంబీబీఎస్ సీట్ల చొప్పున, మొత్తం 200 సీట్లు ఈ కాలేజీల్లో అందుబాటులోకి రానున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే ములుగు, నర్సంపేట, గద్వాల్, నారాయణపేట్ మెడికల్ కాలేజీలకు నేషనల్ మెడికల్ కమిషన్ అనుమతి ఇచ్చింది. మొత్తం 8 కాలేజీల్లో కలిపి 400 సీట్లు అందుబాటులోకి వచ్చాయి. దీంతో ప్రభుత్వ కాలేజీల్లోని మొత్తం సీట్ల సంఖ్య 4090కి పెరిగింది.

2లో

# రీజినల్ రింగు రోడ్డు దక్షిణ భాగం పొడవు పెంపు

జాతీయ రహదారి నెంబర్ కేటాయించటంతో పాటుగా ప్రాజెక్టును పట్టాలెక్కించనున్నారు. ఇక రీజినల్ రింగు రోడ్డు విస్తీర్ణం 5 కి.మీ పెంచటంపై విమర్శలు వెల్లువెత్తున్నాయి. సీఎం రేవంత్ తన స్వార్థం కోసమే పరిధిని పెంచినట్లు ఆరోపణలు వస్తున్నాయి. సీఎం సొంత జిల్లా వికారాబాద్‌ని టచ్ చేయడానికి 5 కిలోమీటర్లు పెంచారని.. అందరు సీఎంలు స్వార్థపరులేనని సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు.

# 9 నెలల్లో 76 వేల కోట్ల అప్పు చేసిన రేవంత్ సర్కార్

ఈ క్రమంలోనే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల్లో చేసిన అప్పుల చిట్టా పద్దుపై సోషల్ మీడియాలో పోస్టులు తెగ వైరల్ అవుతున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల గురించి పదే పదే ప్రస్తావించే సీఎం రేవంత్ రెడ్డి.. 9 నెలల్లోనే.. ఏకంగా 75,995 వేల కోట్ల అప్పు చేసినట్టుగా బీఆర్ఎస్ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. నెలలు, తేదీలతో సహా ఎప్పుడెప్పుడు ఎంతెంత అప్పు తీసుకున్నారనేది సోషల్ మీడియాలో క్లియర్‌గా పోస్టుల రూపంలో పేర్కొంటున్నారు. ఇప్పటికే.. జులైలో జులైలో రూ. 7000 కోట్లు, ఆగస్టులో రూ. 6000 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం అప్పు చేయగా.. సెప్టెంబర్ 3వ తేదీన 1000 కోట్లు అప్పు తీసుకుంది. కాగా.. ఈరోజు (సెప్టెంబర్ 10న) మరో 1500 కోట్లు అప్పు చేయనున్నట్టు వార్తలు వైరల్ అవుతున్నాయి. అయితే.. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు రేవంత్ సర్కార్ మొత్తం రూ. 75,995 కోట్లు అప్పు చేసినట్టు చెప్తున్నారు. అందులో కేవలం బాండ్లు తాకట్టు పెట్టే రూ. 46,118 కోట్లు అప్పు చేసినట్టుగా పేర్కొంటున్నారు. ఇక మిగతా రూ. 29,877 కోట్లు వివిధ కార్పొరేషన్ల నుంచి అప్పు తీసుకున్నట్టు చెప్తున్నారు. అయితే.. ఇప్పుడు తాజాగా తీసుకొనున్న 1500 కోట్లు కూడా బాండ్ల వేలం ద్వారానే ఆర్బీఐ నుంచి తీసుకోనుందని పోస్టులు పెడుతున్నారు.

# తెలంగాణ మెడికల్ విద్యార్థులకు శుభవార్త...

ఈ ఏడాది మొత్తం 8 కాలేజీలకు ప్రభుత్వం దరఖాస్తు చేసింది. జూన్‌లో ఈ కాలేజీల పరిశీలనకు వచ్చిన ఎన్ఎంసీ అధికారులు, ఇక్కడ కాలేజీల ఏర్పాటుకు అవసరమైన సౌకర్యాలు లేవని అసంతృప్తి వ్యక్తం చేశారు. టీచింగ్ స్టాఫ్, సౌకర్యాలు లేకుండా అనుమతులు ఇవ్వలేమన్నారు. అధికారులు ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకురావడంతో, అవసరమైన నిధులను కొత్త సర్కార్ కేటాయించింది. ఎన్ఎంసీ లేవనెత్తిన లోపాలను సవరించి ఫస్ట్ అప్పీల్‌కు వెళ్లింది. ఈ అప్పీల్ తర్వాత ములుగు, నర్సంపేట్, గద్వాల్, నారాయణపేట్ కాలేజీలకు పర్మిషన్ ఇచ్చిన ఎన్ఎంసీ, మిగిలిన 4 కాలేజీలకు పర్మిషన్ ఇవ్వలేదు. ఈ కాలేజీల అనుమతులపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా రెగ్యులర్‌గా మానిటర్ చేసి, యాదాద్రి, మెదక్, మహేశ్వరం, కుత్బుల్లాపూర్ కాలేజీలకు స్టాఫ్‌ను నియమించారు. ఇటీవల జరిగిన జనరల్ ట్రాన్స్‌ఫర్లలో తొలుత ఆ 4 కాలేజీల్లోని ఖాళీలను నింపిన తర్వాతే, మిగిలిన కాలేజీల్లోకి స్టాఫ్‌ను బదిలీ చేశారు. ప్రొఫెసర్ల కొరతను అధిగమించేందుకు ఎలిజిబిలిటీ ఉన్న వారికి ప్రమోషన్లు ఇప్పించారు. కాలేజీ, హాస్పిటల్‌లో ఉండాల్సిన లాబోరేటరీ, డయాగ్నస్టిక్స్ ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేసేందుకు నిధులు కేటాయించారు. ఇలా ఎన్ఎంసీ లేవనెత్తిన అన్ని లోపాలను సవరించి కేంద్ర ఆరోగ్యశాఖకు సెకండ్ అప్పీల్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా ఆదేశాలతో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, డాక్టర్ వాణి, ఇతర ఆఫీసర్లు, డాక్టర్ల బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర ఆరోగ్యశాఖ, ఎన్ఎంసీ అధికారులను కలిశారు. కాలేజీల ఏర్పాటుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని, ఇంకేమైనా అవసరం ఉంటే అవి కూడా సమకూర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వివరించారు. ఈ నేపథ్యంలోనే మొత్తం అన్ని కాలేజీలకు అనుమతులు ఇవ్వాలని కేంద్ర ఆరోగ్య శాఖ నిర్ణయించింది. లెటర్ ఆఫ్ పర్మిషన్ జారీచేయాలని ఎన్ఎంసీని ఆదేశించింది.

# ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలతో రూ. 730 కోట్ల నష్టం

కార్పొరేషన్ కార్యాలయంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులు, నష్టం అంచనాలపై ఈరోజు( మంగళవారం) మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. తాగునీరు విద్యుత్ రీ స్టోరేషన్‌లో సిబ్బంది పనితీరు అభినందనీయమని ప్రశంసించారు. నిత్యావసర సరుకులతో పాటు రగ్గులు, దుప్పట్లు పంపిణీ చేశామని అన్నారు. హైసియా సాఫ్ట్‌వేర్ యాజమాన్యం రూ. 3 కోట్లతో నిత్యావసర సరుకులు పంపిణీ చేసిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వివరించారు. ప్రభుత్వం తరపున రూ. 16,500లు ఒక్కో వరద భాధిత కుటుంబానికి పంపిణీ చేస్తామని ప్రకటించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖల్లో రూ. 730 కోట్లు నష్టం వాటిల్లిందని సర్వే నివేదికలు వచ్చాయని చెప్పారు. జిల్లాలో 35 వేల ఎకరాల్లో వరి పంట నష్టం వాటిల్లిందని అన్నారు. పంట నష్టం పోయిన ఎకరాకు రూ 10 వేలు పరిహారం అందజేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# ఆయిల్ పామ్ పంట సాగుతో అధిక ఆదాయం

మండల వ్యవసాయఅధికారి కృష్ణకాంత్



నాగారం, నమస్తే హైదరాబాద్ :(సెప్టెంబర్ 10) ఆయిల్ పామ్ పంటను సాగు చేసి అధిక ఆదాయం పొందవచ్చునని, దీర్ఘ కాలం పంట అయిన ఆయిల్ పామ్ తోటలను సాగుచేసి నెల నెల ఆదాయం పొందాలని మండల వ్యవసాయ అధికారి పి.కృష్ణకాంత్ అన్నారు. మంగళవారం వర్ధమాన్ కోట రైతు వేదికలో ఆయిల్ పామ్ సాగు పైన రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసినట్లు అయితే రైతులు ఆర్థిక%శీ%గా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు. ఆయిల్ పామ్ తోటనాటిన నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది అని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఎరువులు మరియు అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూపాయలు 4200/- చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం గా డబ్బులు ఇవ్వబడుతుందని తెలిపారు. నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేసి, అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందనీ మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలుగా ప్రస్తుతం మార్కెట్లో బాగా డిమాండ్ ఉన్న కూరగాయలను, వాణిజ్య పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. ఆయిల్ పామ్ తోటలు సాగు చేయాలనుకున్న ఆసక్తి గల రైతులు ఉద్యాన శాఖ అధికారులకు దరఖాస్తు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు శ్వేత, శ్రీనివాస్ పతంజలి ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ అశోక్, క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు, రైతులు వడ్డే పరుశరాములు,రాపోలు సురేష్,కుమారస్వామి, నరేష్, మోహన్ రెడ్డి, సోమిరెడ్డి, తెల్సురి లింగయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్వేతార్కలో ఘనంగా లక్ష గరిక పూజలు



కాజిపేట్ సెప్టెంబర్ 10 (నమస్తే హైదరాబాద్) వరంగల్ పట్టణంలోని హనుమకొండ జిల్లా కాజీపేటలో కొలువై ఉన్న స్వయంభు శ్రీ శ్వేతార్కమూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో గణపతి నవరాత్రి ఉత్సవ కళ్యాణోత్సవ వేడుకలలో భాగంగా ఈ రోజున శ్రీ స్వామి వారికి లక్ష గరికలతో విశేష పూజను నిర్వహించడం జరిగింది. దేవాలయ వైదిక కార్యక్రమ నిర్వాహకులు అయినవోలు రాధాకృష్ణశర్మ ఆధ్వర్యంలో మహేశర్మ, అనంత ఆచారి, మల్లికార్జున శర్మ మరియు దేవాలయ అర్చకులు మనోజ్ శర్మ, హరిస్వామి, ఆనంద్ త్రిపాఠి, రోహిత్ ఉపాధ్యాయ, పాల్గొని స్వామివారికి భక్తుల చేత గరిక పూజలు చేయించారు. భక్తులు సామూహికంగా పాల్గొని గణపతి నామములు చదువుతూ భజన కీర్తనలతో పూజలు నిర్వహించారు. భక్తులు పూజలో పాల్గొని తన్మయత్వమునుపొందినారు. ఈ సందర్భంగా మహేష్ శర్మ మాట్లాడుతూ, గణపతిని గరికలతో పూజిస్తే కోపతాపాలు నశిస్తా యని, క్షిప్ర ప్రసాది గా కోరికలను నెరవేరుస్తాడని, మానసిక ప్రశాంతతకు గరిక పూజ చాలా ఉపయోగ ఫలితాన్ని పొందవచ్చని తెలియజేశారు. ముందుగా పంచామృత,పంచవర్ణ, నదీజలాల తో ప్రత్యేక అభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు రమాదేవి, భాగ్యమ్మ , కే. రమాదేవి, సులోచన,రాధ,రజిత,శ్రేనమ్మ,ఉమాదేవి,జయమ్మ,విజయ లక్ష్మి, తదితరులు పాల్గొనగా దేవాలయ మేనేజర్ లక్క రవి, అసిస్టెంట్ మేనేజర్ దుర్గం సుధీర్, ఎలక్ట్రికల్ మేనేజర్ వి. శ్రీనివాస్, కార్యదర్శి అరుణ్ రెడ్డి, దేవాలయ పిఆర్ఓ ఏ.మనిదీప్ ,శ్రీనివాసరావు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేట లో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

కాజిపేట్ సెప్టెంబర్ 10 (నమస్తే హైదరాబాద్ ) తెలంగాణ సాయుధ రైతా%శీ%గా పోరాట యోధురాలు, బహుజ అన్న పోరుబిడ్డ, నిజాం నియంత్రత్వానికి వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత, ఓరుగల్లు పోరుబిడ్డ చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని కాజిపేట్ సిధార్థనగర్ (ఐలమ్మ చౌరస్తా )లో మాజీ కార్పొరేటర్ ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ చైర్మన్ నార్లగిరి రామలింగం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు ఈ యొక్క కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ..

ఆదిపత్య వాదంపై ఎక్కుపెట్టిన ఆయుధం ఆమె అన్యాయాన్ని నిలదీసిన సివంగి వివక్షపై విరోచితంగా పోరాడిన యోధురాలు దొరతనాన్ని ఎదిరించిన ధీరత్వం ఆమె సొంతం భూస్వాములపై గర్జించిన వీర వనిత చాకలి ఐలమ్మ గా గుర్తింపు పొందిన తెలంగాణ్ణ వీర వనిత సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి చాకలి ఐలమ్మ నిజాం దొరల గుండెల్లో భయం అనే సునామి పుట్టించిన వీరనారి అణగారిన రైతాంగ ప్రజల కోసం ఉద్యమించిన విప్లవకారిని దున్నేవాడిదే భూమి అన్న నినాదంతో సాగిన తెలంగాణ రైతాంగ



సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ఒక నిప్పు కనిక భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన యోధురాలు దొరలు దేశ్మూక్ ల రజాకారుల దురగాతలని ఎదిరించిన దీశాలి కొంగు నడుముకు చుట్టి కొడవలి చేపట్టి నైజాం సర్కార్ తో పాటు విస్నూరు దొరలాఆగడాలను ఎదిరించిన వీరనారి మట్టిలో పుట్టి వెట్టిలో మగ్గిన జాతినుంచి చీకటి బతుకులో వెలుగు నింపిన ఆశాదీపం ఆమె మన్న తెలంగాణ వీర వనిత చిట్యాల ఐలమ్మ అని తెలియజేసినారు ఇంకా ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్ల గిరి రమేష్ బి ఆర్ ఎస్ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్ మిట్టపల్లి రమేష్ కుమార్ ఎండి అఫ్జల్ మాచర్ల ప్రభాకర్ బిజెపి నాయకులు ఉడతల బాబురావు చాంద్ పాషా జీవన్ భగవాన్ ఉపాధ్యాయ సంపత్ సదానందం గడ్డం అశోక్ రజక సంఘం నాయకులు సమ్మయ్య రుద్రాక్ష దువ్వ కనకరాజ్ బరిగెల వినయ్ యాకుబ్ నాయక్ రవి నాయక్ రఘు నాయక్ పాల అడుగుల సురేందర్ మాజీ కార్పొరేటర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# మహిళలు చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలి

వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు

హనుమకొండ, సెప్టెంబర్ 10 (నమస్తే హైదరాబాద్) మహిళలు చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అభిప్రాయపడ్డారు. సోమవారం హన్మకొండ అంబేద్కర్ జంక్షన్ వద్ద బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 39వ, వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ నిజాం సర్కారు అండతో రెచ్చిపోయిన భూస్వాములను, దోరల దేశ్ ముఖ్ లను, రాజకర్ల, పటేల్, పట్వారీల పెత్తనాన్ని, దౌర్జన్యాలను, అరాచకాలను ఎదిరించిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. కాల్మోక్త బాంచన్ దొర అన్న చెతులే బందూకూలు చెతా బట్టి, భూస్వాముల, దోరల, దేశ్ ముఖ్ ల రాజకర్ల, పటేల్ పట్వారీల గుండెల్లో రైలు పరుగెత్తించింది చాకలి ఐలమ్మ. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి, తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి, మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన దీరవనిత, వీరనారి, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఇప్పటి మహిళలు స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల సంపత్ కుమార్, బీసీ మహిళ సంఘం అధ్యక్షురాలు మాడిశెట్టి అరుంధతి, బీసీ మహిళ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పద్మజదేవి, వనజ, బీసీ విద్యార్థి సంఘం కేయు ఇంచార్జి అరేగంటి నాగరాజు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు హరిప్రసాద్, డా.ఒడితల రాము, దాడి రమేష్ యాదవ్, పెరుమాండ్ల అనిల్, పంజాల మధు, గంధసిరి శ్రీనివాస్, విక్రమ్, కొడారి అనిల్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# జీవో నం 11, 141 వెంటనే రద్దు చేయాలి




హనుమకొండ, సెప్టెంబర్ 10 (నమస్తే హైదరాబాద్) జీవో నం 11, 141 వెంటనే రద్దు చేయాలని కాకతీయ యూనివర్సిటీ పరిధిలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులు కోరారు. సోమవారం యూనివర్సిటీఅడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ వద్ద సమావేశమై పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలపై సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 11 మరియు 141 లను వెంటనే రద్దు చేయాలని ఎస్.ఎఫ్.సి, రెగ్యులర్ అని తేడా లేకుండా గత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించిన విధానాన్ని అన్ని యూనివర్సిటీలలో అనుసరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. 2014 తర్వాత ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం యూనివర్సిటీలలో పనిచేస్తున్న అధ్యాపకుల విషయంలో ఒకే విధమైన బోధన చేసే అధ్యాపకుల మధ్య తారతమ్యాలు సృష్టించి ఎస్.ఎఫ్.సి రెగ్యులర్ అని 2018లో జీవో నెంబర్ 11 తీసుకురావడం జరిగిందని తర్వాత జరిగిన ఉద్యమాలతో 141 అని తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇలా తీసుకొచ్చి యూనివర్సిటీలలో పనిచేస్తున్న అధ్యాపకుల కుటుంబాలను రోడ్డున పడేసే విధంగా చేసిన గత ప్రభుత్వం అధ్యాపకుల ఉసురుతాకి ఓడిపోవడం జరిగిందని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ ప్రజా ప్రభుత్వం వెంటనే స్పందించి యూనివర్సిటీలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాకతీయ యూనివర్సిటీలో 146 మంది ఫుల్ వర్క్ లోడ్ తో పనిచేస్తున్న అధ్యాపకులను అందరిని కాంటాక్ట్ గా అప్ గ్రేడ్ చేయాలని వారు ఈసీ మెంబర్స్ ప్రజా ప్రతినిధులను, ప్రభుత్వ పెద్దలను ప్రభుత్వ అధికారులను కోరారు. ఇన్చార్జి విసి వాకాటి కరుణ, ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ యూనివర్సిటీ రిజిస్ట్రార్, కొంతమంది అధికారులు ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇస్తూ గత ప్రభుత్వ ఏజెంట్లుగా మారి వారికి అనుకూలంగా ఉంటేనే పనిచేస్తాం అనే విధంగా వ్యవహరిస్తున్నారని ప్రభుత్వం మారిందని ప్రజా ప్రభుత్వం వచ్చిందని సోయితప్పి నియంతృత్వంగా వ్యవహరిస్తూ ఈ ప్రజా ప్రభుత్వానికి వ్యతిరేకత వచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ పెద్దలు ఈసి మెంబర్స్ అందరూ కల్పించుకుని గత ప్రభుత్వంలో తీసుకొచ్చిన జీవో నెంబర్ 11, 141 రద్దుచేసి అందరికీ న్యాయం చేయాలని కాకతీయ యూనివర్సిటీలో ఫుల్ వర్క్ లోడ్ తో పని చేస్తున్న146 మంది పార్ట్ టైం అధ్యాపకులను అందరినీ యూనివర్సిటీని యూనిట్ గా తీసుకొని సీనియారిటీ ప్రకారం అందరికీ న్యాయం చేయాలని ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చే అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సెంట్రలైజ్ పేరుతో సెల్ ఫైనాన్స్ కోర్సుల డబ్బులను కోట్ల రూపాయలను దండుకొని వాటికి లెక్కలు చెప్పకుండా మభ్యపెడుతున్నారని వాటిపై విజిలెన్స్ విచారణ జరిపించాలని సెల్ఫ్ ఫైనాన్స్, రెగ్యులర్ అని తీసివేసి అందరిని ఒకే విధంగా తీసుకురావాలని అంతకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏ విధమైన విధానాన్ని అవలంభిచారో అందరినీ ఒకే విధంగా ఇప్పుడు కూడా అదే విధంగా ఉంచాలని జీవో 11, 141 రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యారామంలో పార్ట్ టైం లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యకులు సోల్తి కిరణ్ గౌడ్, జనరల్ సెక్రటరీ డా. నాగేశ్వర్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ డా విజయ్ కుమార్ లు పాల్గొన్నారు.

# ఈగ మల్లేశంను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం



హనుమకొండ, సెప్టెంబర్ 10 (నమస్తే హైదరాబాద్) ప్రముఖ న్యాయవాది ఈగ మల్లేశం సతీమణి అనారోగ్యంతో మరణించడంతో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హన్మకొండలోని వారి నివాసనికి వెళ్లి పార్ధివదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# మంద సంజీవరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ సీఎం కేసీఆర్..



బోడుప్పల్ (నమస్తే హైదరాబాద్) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి మంద సంజీవరెడ్డి పుట్టినరోజు సందర్భంగా మేడ్చల్ ఎమ్మెల్యే మాజీమంత్రి చామకూర మల్లారెడ్డి గారితో కలిసి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ సీఎం కేసీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.కెసిఆర్ మంద సంజీవరెడ్డికి శాలువాకప్పి పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు..

# పీవీ విజ్ఞాన కేంద్రంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి

– హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




హనుమకొండ, సెప్టెంబర్ 9 (నమస్తే హైదరాబాద్) నూతనంగా నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రంలో ఆడిటోరియం, యాంపి థియేటర్, సైన్స్ మ్యూజియం, గ్యాలరీ, మెడిటేషన్ సెంటర్, క్రీడా స్థలం, విగ్రహాలు, తదితర పనులకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను నాణ్యతగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర లోని మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్మారకార్థం నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న వివిధ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా విజ్ఞాన కేంద్రంలో నిర్మాణ పనులకు సంబంధించిన వివరాలను అధికారులను, సంబంధిత నిర్మాణ సంస్థ ప్రతినిధులను వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పనులకు సంబంధించి కలెక్టర్ పలు సూచనలు, సలహాలు చేశారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పివి విజ్ఞాన కేంద్రంలో నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అనంతరం వంగరలోని ఉన్నత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన అన్ని విభాగాలను సందర్శించి వాటికి సంబంధించిన సమాచారాన్ని సంబంధిత వైద్య ఆరోగ్య సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు నిమిత్తం ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు. ఆరోగ్య కేంద్రంలోని ఎక్స్ రే యంత్రం పనిచేయకపోవడంతో దానిని మరమ్మతు చేసేందుకు తగిన ప్రతిపాదనలు తయారుచేసి పంపించాలని వైద్యాధికారులను ఆదేశించారు. అదేవిధంగా భీమదేవరపల్లి లోని కస్తూర్బా బాలికల పాఠశాల, కళాశాలను కలెక్టర్ సందర్శించారు. ఈ విద్యాసంస్థలోని తరగతి గదులు, కిచెన్, పాఠశాల ఆవరణను పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా మంజూరైన నిధులతో చేపట్టిన గదుల మరమ్మతు, టాయిలెట్స్ నిర్మాణం, విద్యుత్తు పనులను గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఇంకా ఏవైనా అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు అందిస్తే సంబంధిత పనులను పూర్తి చేసేందుకు నిధులను విడుదల చేసేందుకు చర్యలు చేపడతానని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట డీఈవో వాసంతి, డిఎంహెచ్వో డాక్టర్ లలితా దేవి, ఆర్డీవో వెంకటేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.


# మంత్రి పొంగులేటిని కలిసిన పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ (పీఏసీ) గా నియమితులైన సందర్భంగా మంగళవారం రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచారం శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మంత్రిని శాలవతో సత్కరించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి గాంధీని అభినందించారు. కొత్త బాధ్యతలు విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , రఘునాథ్ రెడ్డి , ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,రఘునాథ్ యాదవ్ , పృథ్వి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# స్వస్థ నగరం నమూనా కార్యక్రమ అమలుపై సమీక్ష సమావేశంలో పాల్గొన్న మేయర్ , కమిషనర్

మేడిపల్లి (నమస్తే హైదరాబాద్ ): టీబీ విముక్త మున్సిపాలిటీల ప్రాజెక్టులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కలిసి చేపట్టిన 'స్వస్థ నగరం' నమూనా కార్యక్రమం అమలుపై మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో సమావేశం జరిగింది. ప్రతినిధి డబ్ల్యూహెచ్ ఓ ప్రతినిధులు డా. మహేశ్, డా. స్నేహ, ఎంసీ కాన్ ఏజెన్సీ ప్రతినిధులు సురేష్, అంకిత్ తదితరులు మేయర్ అమర్ సింగ్, మున్సిపల్ కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు గార్లతో చర్చించారు. టీబీ వ్యాప్తిని మూడింట ఒక వంతుకు తగ్గించడం, టీబీ సంబంధ కారణాలతో మరణాలను, వ్యాధి బాధితులు చికిత్స కోసం వెచ్చించే ఖర్చును తగ్గించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యాలు. మూడేళ్ల పాటు పీర్జాదిగూడ, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లు,



పోచారం మున్సిపాలిటీలో ఈ నమూనా కార్యక్రమం అమలు చేస్తారు. టీబీ వ్యాధి పెరగడానికి సామాజిక అంశాలు ప్రధానంగా ప్రభావం చూపే పట్టణ ప్రాంతాల్లో దీనిని నిర్మూలించడానికి, టీబీ విముక్త మున్సిపాలిటీలుగా మార్చడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుంది.

# వేం నరేందర్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరికపూడి గాంధీ



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ (పీఏసీ) గా నియమించిన సందర్భంగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని ఆయన నివాసంలో ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మర్యాదపూర్వకంగా కలిసి శాలవతో సత్కరించారు.

## వర్ధమానుకోటలో గణేష్ ఉత్సవ కమిటీలతో శాంతి సమావేశం నిర్వహించిన సిఐ రఘువీర్ రెడ్డి




నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 10 ) మండల పరిధిలోని వర్ధమనుకోట గ్రామములో మంగళవారం సీఐ రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో గణేశ్ ఉత్సవాల సందర్భముగా గ్రామ ప్రజలు గణేశ్ ఉత్సవ కమిటీలతో శాంతి సమావేశము నిర్వహించడము జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని , ఎవరైనా పోలీసు వారి సూచనలను పాటించక పోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటాము అని సూచించనైనది. ఎలాంటి గొడవలకు తావు లేకుండా భక్తి భావంతో పూజలు నిర్వహించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో నాగారం ఎస్ఐ ఎం ఐలయ్య పోలీస్ సిబ్బంది ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధి వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం



ఘట్కేసర్ సెప్టెంబర్ 10 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో 7 వ వార్డులో గాంధీనగర్ సిద్ధి వినాయక యూత్ భోగ సునీల్ బాబు,పలాటి ధన్ రాజ్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సిద్ధి వినాయకునికి కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిద్ధి వినాయక కమిటీ సభ్యులు భోగ సునీల్ బాబు, పలాటి ధన్ రాజ్, వేదరి సురేష్ , తోట రవి, మేదరి బబ్లు, తోట గణేష్, మోడెం రాజు, మంచాల కిరణ్ కుమార్, చింటూ, సన్నీ , చరణ్, చందు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కేతిరెడ్డి ఆనకట్టను పరిశీలించిన ఎమ్మెల్యే మందల సామేల్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 10: తుంగతుర్తి మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో గల కేతిరెడ్డి ఆనకట్టను మంగళవారం ఎమ్మెల్యే మందుల సామేల్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి అసంపూర్తిగా వదిలేసిన కాలువ పనులను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆనకట్టకు మరమ్మతులు చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి పిఎసిఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు, కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పల రాంబాబు, వీరబోయిన గంగరాజు, తప్పట్ల శంకర్, రవీందర్ రెడ్డి ,చిలుకల వెంకన్న, కోతి యాకన్న, వివిధ గ్రామాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 5 వరకు ఇంటర్ ఫస్టియర్ అడ్మిషన్ల గడువు

నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్ : రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల్లో ప్రవేశాలకు ఇంటర్మీడియట్ బోర్డు మరోసారి గడువు పొడిగించింది. భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో సెప్టెంబర్ 15వ తేదీ వరకు గడువును పొడిగించారు. ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశాలు పొందేందుకు ఇదే చివరి అవకాశం అని, అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అధికారులు సూచించారు.

# డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి.

## జోనల్ కమీషనర్ కోరిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మంగళవారం శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జోనల్ కమీషనర్ తో సమావేశమయ్యారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్ రామ్ గుడా, నేతాజీ నగర్, గోపనపల్లీ, నల్లగండ్ల హుడా కాలనీలలో సీసీ రోడ్లు దెబ్బ తినడం వల్ల చిన్న పాటి వర్షానికి గుంతలలో నీరు నిలిచి స్థానిక ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారని కార్పొరేటర్ తెలిపారు. సుమారు 2 కోట్ల రూపాయల విలువైన నిర్మాణ వ్యయం ప్రపోజల్స్ ను మంజూరు చేయమని కోరారు. దీనికి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, సీనియర్ నాయకులు రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.శేరిలింగంపల్లి,జ్యోతి న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మంగళవారం శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జోనల్ కమీషనర్ తో సమావేశమయ్యారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్ రామ్ గుడా, నేతాజీ నగర్, గోపనపల్లీ, నల్లగండ్ల హుడా కాలనీలలో సీసీ రోడ్లు దెబ్బ తినడం వల్ల చిన్న పాటి వర్షానికి గుంతలలో నీరు నిలిచి స్థానిక ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారని కార్పొరేటర్ తెలిపారు. సుమారు 2 కోట్ల రూపాయల విలువైన నిర్మాణ వ్యయం ప్రపోజల్స్ ను మంజూరు చేయమని కోరారు. దీనికి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, సీనియర్ నాయకులు రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వీరవనిత చిట్యాల (చాకలి) ఐలమ్మ



- **ప్రజావ్యతిరేక పాలనపై దిక్కారాన్ని ప్రకటించిన చాకలి ఐలమ్మ ప్రతిఘటన తత్వం ఎల్లవేళలా ఆదర్శం**
- **బహుజన ధీరత్వానికి, మహిళా శక్తికి ఐలమ్మ ప్రతీకగా నిలిచారు**
- **తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్**


నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 10: తెలంగాణ తెగువకు చిరునామగా నిలిచిన వీరవనిత మహిళలోకానికి స్ఫూర్తి ప్రదాత సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతిక చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా మంగళవారం తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామంలో తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ వరంగల్ జిల్లా పాలకుర్తి కు చెందిన చాకలి ఐలమ్మ అలియాస్ చిట్యాల ఐలమ్మ దొరల పెత్తనాన్ని ఎదిరించి రజాకార్లను తరిమి కొట్టి భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాటస్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్యసహసాలు, చైతన్యం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని అలాగే తొలి భూ పోరాటానికి నాంది పలికి దొరలపై విజయం సాధించిన ఆమె చరిత్ర ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన వీరమాత అని కీర్తించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఇటిక్యాల చిరంజీవి, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డీసీఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి పిఎసిఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు, దాయం ఝాన్సీరాజిరెడ్డి, మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు తప్పెట్ల శంకర్, దాసరి శ్రీను, ఉప్పుల రాంబాబు, వీరబోయిన గంగరాజు, వెంపటి గ్రామ శాఖ అధ్యక్షులు సగ్గం నర్సయ్య , తాజా మాజీ సర్పంచ్ అబ్బ గాని పద్మ సత్యనారాయణ, ఉపసర్పంచ్ భాషబోయిన వెంకన్న, పోలెపాక అంజయ్య, ఐతరాజు అంజయ్య, మాన్సింగ్, ఎల్లయ్య, రమేష్ , సంపత్, సోమయ్య, గంగయ్య, అనిల్ నాయకులు కార్యకర్తలు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 10: గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో జాంబవంత యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని మంగళవారం దర్శించుకుని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులు తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలపై ఎల్లవేళలా ఉంటూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు, బిఆర్ఎస్ తుంగతుర్తి మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, తునికి సాయిలు, గుండ గాని రాములు గౌడ్, మాజీ ఎంపీటీసీ చెరుకు సృజనా పరమేష్, తడకమల్ల రవికుమార్, మల్లెపాక వెంకన్న, కొండగడుపుల వెంకటేష్, బొజ్జ సాయికిరణ్, శ్రీను బొంకూర్ మధు, గడ్డం గిరి బిఆర్ఎస్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మరిన్ని బస్సుల కొనుగోలుకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం..




నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా అవసరాలకు అనుగుణంగా నూతన ఆర్టీసీ బస్సుల కొనుగోలుకు రంగం సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పెరిగిన అవసరాలు దృష్ట్యా మరిన్ని బస్సులు కొనుగోలు చేసి ప్రజా రవాణా సులభతరం చేయాలని సూచించారు. ఈ మేరకు తెలంగాణ ఆర్టీసీపై సచివాలయంలో సీఎం రేవంత్ సమీక్షా సమావేశం నిర్వహించారు. మహాలక్ష్మి పథకం, ఆర్టీసీ అప్పులు, లాభాల్లోకి తీసుకురావాల్సిన చర్యలపై ఉన్నతాధికారులతో సీఎం చర్చించారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..